తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
21 మార్చి 2026
పేజీలు : 12
Follow :

శరవేగంగా 150 పడకల

# ఆసుపత్రి పనులు

- దసరాలోపు పూర్తి చేయాలని మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశం
- పనులు పరిశీలించిన స్థానిక కాంగ్రెస్ నాయకులు





మక్తల్, మార్చి 20 (జనంసాక్షి)
మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర పాడి, పశుసంవర్ధక డెయిరీ ,క్రీడా, మత్స్య శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి చొరవతో 150 పడకల ఆసుపత్రి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా రాబోయే దసరా పండుగ లోపు 150 పడకల ఆసుపత్రి పనులు పూర్తిచేసుకుని ప్రారంభోత్సవానికి సిద్ధం కావాలని మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశించగా స్థానిక కాంగ్రెస్ నాయకులు శు క్రవారం రోజు ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. 150 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులు పూర్తికాగా ఆస్పత్రిలోపల ఇంటీరియర్ పనులు ప్రారంభమయ్యాయని, అతి త్వరలో ఈ పనులను సైతం పూర్తి చేసి రాబోయే దసరా లోపు మంత్రి శ్రీహరి గారి సూచనల మేరకు ఆస్పత్రిని 100 శాతం పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా చర్యలు చేపడుతున్నట్లు కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు అల్కూరి రవికుమార్ తెలిపారు. నియోజకవర్గ ప్రజలు మెరుగైన వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా, స్థానికంగా మక్తల్ పట్టణంలోనే అత్యవసర సేవలకు అందుబాటులో ఉండే విధంగా.. అత్యధిక సదుపాయాలతో, సువిశాల స్థలంలో 150 పడకల ఆసుపత్రి ప్రారంభించడమే కాకుండా అతి తొందరగా పూర్తి చేయిస్తున్న ఘనత మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి గారికి దక్కుతుందని, 150 పడకల ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకొచ్చిన వ్యక్తిగా మంత్రి వాకిటి శ్రీహరి చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. వారితోపాటు ఏడవ వార్డు కౌన్సిలర్ కలాల్ శ్రీవిద్య నిరంజన్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ శాలం బిన్ ఉమర్, సర్ఫరాజ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు పటిష్ట భద్రత

**ఏర్పాట్లను పరిశీలించిన అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్**



నంగునూరు, మార్చ్ 20 (జనం సాక్షి)
ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం పర్యటన నేపథ్యంలో శు క్రవారం రోజు అడిషనల్ డిజిపి మహేష్ భగవత్, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి,ఐజి చంద్రశేఖర్ రెడ్డి, కలెక్టర్ హైమావతి, సిపి రేష్మి పెరిమల్, పలువురు అధికారులు కార్యక్రమం నిర్వహించనున్న సభా ప్రాంగణం, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు, హెలిప్యాడ్ ఏర్పాటు చేసే ప్రదేశాలను పరిశీలించి తగిన సూచనలు చేశారు. ఈ మేరకు రైతు మేళా నిర్వహిస్తున్న ప్రదేశంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ నిర్వహణకు తగిన ప్రణాళిక మిగతా3లో

# పరీక్ష కేంద్రాల్లో మొబైల్ ఫోన్లు అనుమతి లేదు

**జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**






సంగారెడ్డి, మార్చి 20 (జనం సాక్షి)
జిల్లాలో కొనసాగుతున్న పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య స్పష్టం చేశారు. నిబంధనలు కచ్చితంగా పాటించాలని అధికారులకు ఆదేశించారు.జిల్లాలో కొనసాగుతున్న పదవ తరగతి పరీక్షలను పారదర్శకంగా, కట్టుదిట్టంగా నిర్వహించేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చీఫ్ సూపరింటెండెంట్లు, ఎంఈఓలు, డిపార్ట్మెంటల్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె దిశానిర్దేశం చేశారు. మిగతా3లో



# ఇంటిపై నుంచి విద్యుత్ వైర్లు

**ప్రమాదకరంగా ఉన్నాయని**

**పలుమార్లు చెప్పినా పట్టించుకోని ట్రాన్స్కో అధికారులు**

వెల్దండ మార్చి 20 (జనంసాక్షి) :
వెల్దండ మండల పరిధిలోని పోచమ్మ గడ్డ తండాలో ప్రమాదకర పరిస్థితి నెల కొంది. తండాకు చెందిన వద్త్యావత్ లక్పతి ఇంటిపైగా విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. మిగతా6లో

# ముస్లీంలకు ఈద్ ముబారక్ : ఎమ్మెల్యే



వెలిమలలో ఘనంగా ఇఫ్తార్ విందు..
రామచంద్రాపురం, మార్చి 20(జనం సాక్షి)
రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులు సామాజిక ఐక్యతకు ప్రతీకలని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని వెలిమల గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఉపవాస దీక్షను విరమించారు. అనంతరం పేద ముస్లిం కుటుంబాలకు కానుకలు పంపిణీ చేశారు. ఈద్ పర్వదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే, అల్లా కృపతో ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా బండారి గంగాధర్



శివ్వంపేట మార్చి 20 జనంసాక్షి : కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధికార ప్రతినిధిగా శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన బీసీ నాయకుడు, సామాజిక సేవకులు బండారి గంగాధర్‌ను గురువారం ప్రకటించి, శుక్రవారం టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా నూతనంగా ఎంపికైన బండారి గంగాధర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి, పార్టీకి తన సేవలను గుర్తించి, తనకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా ఎన్నిక చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. తనను ఎంపిక చేసిన టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కు, తన ఎంపికకు సహకరించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావుకు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి లకు గంగాధర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం మరింత బాధ్యతగా, శక్తివంతంగా పనిచేస్తానని, నాకు ఎప్పటికీ మీ ఆశీర్వాదం ఉండాలని ఆయన తెలియజేశారు.

# అజ్జమర్రిలో ఎర్ర పోచ్చమ్మకు బోనాల ఊరేగింపు



చిలప్ చేడ్,20మార్చి జనంసాక్షి : శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా మండల పరిధిలోని చిలప్ చేడ్ ఫైజాబాద్ అజ్జమర్రి గ్రామాలలోని దేవాలయాలకు ఘనంగా బోనాలను సమర్పించుకున్నారు. అజ్జమర్రి గ్రామంలోని గల ఎర్ర పోచమ్మ అమ్మవారికి ఉదయం ఒడిబియ్యం సమర్పించి సాయంత్రం ఒగ్గవారి తోటి శివసత్తుల ఆటపాటలతో అమ్మవారికి బోనాలను ఘనంగా ఊరేగించినారు. బోనాల ఊరేగింపులో గ్రామంలోని మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఘనంగా బోనాలను సమర్పించుకున్నారు.





# పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తా

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు హనుమన్న గారి నరేందర్ రెడ్డి



వెల్దుర్తి మార్చి 20 జనం సాక్షి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి తెలిపారు. వెల్దుర్తి మండల మానేపల్లి గ్రామానికి చెందిన హనుమన్న గారి నరేందర్ రెడ్డివ్యాపారవేత్తగా ఉన్న ఆయన అప్పుడప్పుడే రాజకీయాల్లోకి బిఆర్ఎస్ లోచేరి తన సతీమణి స్వరూపను ఎంపీపీగా గెలిపించుకున్నారు. అనంతరంమారిన రాజకీయ పరిణామాలతో కాంగ్రెస్లో చేరిన నరేందర్ రెడ్డి పార్టీ అభ్యున్నతి కోసం పనిచేయడంతో గుర్తించిన అధిష్టానం ఆయనకు గురువారం ప్రకటించిన జిల్లా కమిటీలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమించింది. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధిష్టానం తనపైఎంతో నమ్మకంతో ఇచ్చిన ఈ బాధ్యతకు న్యాయం చేస్తానని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. తనకు పదవి వచ్చేలాకృషి చేసినటిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జిల్లా పార్టీ అధ్యక్షుడు అంజనేయులు గౌడ్ నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రాజిరెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.



# మెదక్ జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శిగా లయన్ డాక్టర్ అప్సర్ నియామకం

తూప్రాన్, మార్చి 20 (జనం సాక్షి): మెదక్ జిల్లా తూప్రాన్‌కు చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు, వైద్య వృత్తిలో విశేష సేవలు అందిస్తున్న లయన్ డాక్టర్ అప్సర్ ను జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆంజనేయులు అధికారిక ఉత్తర్వులు జారీ చేయడం ద్వారా ఈ నియామకాన్ని ఖరారు చేశారు. గత కొంత కాలంగా పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ అధిష్టానం, సామాజిక సేవలో చురుకుగా పనిచేసే నాయకులకు అవకాశాలు ఇస్తున్నారు. మైనార్టీ వర్గాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలనే లక్ష్యంతో ఈ నియామకం జరిగినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ సందర్భంగా లయన్ డాక్టర్ అప్సర్ మాట్లాడుతూ, రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం తన ప్రధాన లక్ష్యమని అన్నారు. గ్రామ స్థాయిలో పార్టీ పునాది బలపడేలా కృషి చేస్తానని, ముఖ్యంగా యువత , మైనార్టీలను పార్టీ వైపు ఆకర్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఇదే సమయంలో తన నియామకానికి సహకరించిన సీనియర్ నేతలు మైనంపల్లి హనుమంతరావు, చిట్కుల మహిపాల్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పునరుజ్జీవానికి ఇది ఒక భాగమని, స్థానిక స్థాయిలో బలమైన నాయకత్వాన్ని పెంచడం ద్వారా భవిష్యత్ ఎన్నికల్లో గట్టి పోటీ ఇవ్వాలనే సంకల్పాన్ని ఈ నియామకం సూచిస్తోందని అన్నారు. మెదక్ జిల్లాలో ఈ నియామకం పట్ల కాంగ్రెస్ నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ముస్లిం సోదరులకు తోఫా పంపిణీ



నిజాంపేట, మార్చి 20, జనం సాక్షి మెదక్ జిల్లా నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థుల ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీ సోదరులకు తోఫాల పంపిణీ చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో అందించమన్నారు. ముస్లింల అభ్యున్నతికి ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో లక్ష్మా గౌడ్, లింగం గౌడ్, శ్రీనివాస్, లింగం, రహీం, షానామాదు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ కానుకలు అందజేత



చిన్న శంకరంపేట మార్చ్ 20( జనం సాక్షి) మండల కేంద్రంలోని సూరారం గ్రామపంచాయతీలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శంభుని రాజు, ఉప సర్పంచ్ రవణ బోయిన మల్లేశం ముస్లిం సోదరులకు రంజాన్ కానుకలు అందజేశారు.

అనంతరం వారు మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లిం సోదరులకు పండుగలకు నాణ్య మైన కానుకలను పంపిణీ చేస్తున్నా మని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అన్ని కుల మతాల వారికి ప్రాధాన్యత ఇస్తుందని, ఈ మాసంలో ముస్లిం సోదరులకు దృష్టిలో పెట్టుకుని వారికి కానుకగా రంజాన్ తోఫాలను అందించడం జరిగిందని తెలిపారు.

## నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్‌లో కృష్ణారెడ్డికి కీలక బాధ్యత



నాగర్ కర్నూల్, మార్చి 20 (జనంసాక్షి): నాగర్ కర్నూల్ జిల్లా డీసీసీ అధికార ప్రతినిధిగా కృష్ణారెడ్డిని నియమిస్తూ పార్టీ ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రతినిధిగా ఆయనను అధికారికంగా నియమించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. డీసీసీ కమిటీలో తనకు స్థానం కల్పించినందుకు ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు డా. చిక్కుడు వంశీ కృష్ణ, ఎంపీ మల్లురవి ఆశీర్వాదంతో ఈ అవకాశం దక్కిందని కృష్ణారెడ్డి వారికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరింత కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# సన్మార్గంలో నడిపే సాధనం- భక్తి భజన సంకీర్తనం



వనపర్తి బ్యూరో మార్చ్ 20 జనంసాక్షి
మనిషిని సన్మార్గంలో నడిపే ఏకైక సాధనం భక్తి భజన సంకీర్తనం అని మాజీ రాజ్యసభ సభ్యుడు రావుల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఉగాది పండుగను పురస్కరించుకొని శుక్రవారం వనపర్తి సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో పలువురు భక్తి భజన సంకీర్తనాపరులను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంప్రదాయంలో భక్తి ఒక ప్రత్యేక స్థానముందని అనేక మంది సంకీర్తనా పరులు సమాజం సన్మార్గంలో పయనించడానికి భక్తితత్వంలో చక్కని మార్గం చూపారని వివరిం చారు. ఇప్పటికీ ఆ వారసత్వాన్ని కొనసాగిస్తూ భజన కీర్తనలకు ప్రాణం పోస్తున్న భజనపరులను ఆయన అభినందించారు. పెబ్బేరు,కంచిరావుపల్లి, తాటిపాముల,వెంకటాపూర్,జానంపేట,కంబాలాపురం, తదితర గ్రామాలకు చెందిన దాదాపు 50మంది కళాకారులను చంద్ర శేఖర్ రెడ్డి శాలువ,జ్ఞాపిక కొత్త సంవత్సరం పంచాంగంతో సన్మానించారు. ఈనాటి కార్యక్రమంలో సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్,బైరోజు చంద్ర శేఖర్,జిల్లా రంగస్థల కళాకారుల సంఘం అధ్యక్షుడు ఎల్ ఉమామహేశ్వర్,కరేస్వామి ,వనం రాములు,నందిమల్ల అశోక్,కరుణశ్రీ, దిలీప్ రెడ్డి,సితార వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం పర్యటనకు పటిష్ట భద్రత



రూపొందించాలని అధికారులకు సూచించారు. పెద్ద సంఖ్యలో రైతులు మరియు ప్రజలు హాజరయ్యే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని పార్కింగ్, రాకపోకలు, భద్రతా ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ యాజమాన్యం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, రాజగోపాల్‌పేట ఎస్ఐ వివేక్ పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాల్లో మొబైల్ ఫోన్లు అనుమతి లేదు




పరీక్ష కేంద్రాల్లోకి ఎవరూ మొబైల్ ఫోన్లు తీసుకురావద్దని, కేంద్రంలో ఉన్న సిబ్బంది సహా ఎవరి వద్దా మొబైల్ ఫోన్లు ఉండకూడదని స్పష్టం చేశారు. పరీక్ష ప్రారంభానికి ముందు ప్రతి హాలును క్షుణ్ణంగా పరిశీలించి చూడాలని సూచించారు. అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ కొనసాగుతున్నట్లు తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రానికి ఫ్లయింగ్ స్క్వాడ్‌లను నియమించి నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎలాంటి సంఘటనలు జరిగినా సంబంధిత చీఫ్ సూపరింటెండెంట్, ఎంఈఓలదే బాధ్యత అని స్పష్టం చేశారు. సబ్జెక్ట్ టీచర్లను క్లరికల్ సిబ్బందిగా ఉపయోగించినట్లయితే వారిని వెంటనే రిలీవ్ చేసి ఎస్జీటీ కేడర్ ఉపాధ్యాయులను నియమించాలని ఆదేశించారు. అకాల వర్షాల నేపథ్యంలో ప్రశ్నాపత్రాలు, ఆన్సర్ షీట్లను క్లోజ్డ్ వాహనాలలో సురక్షితంగా తరలించాలని సూచించారు. పరీక్షల నిర్వహణలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అధికారులను అడిగి తెలుసుకొన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, ఎంఈఓలు, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు పాల్గొన్నారు.

# రాయికోడులో శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం



రాయికోడ్, మార్చి 20, (జనం సాక్షి) మండల కేంద్రమైన రాయికోడులోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర నాఫెడ్ మరియు మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో శుక్రవారం శనగల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కొనుగోలు కేంద్రాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ సిద్దన్న పాటిల్,మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ వినయ్, తాజా మాజీ జెడ్పీటీసీ మల్లికార్జున్ పాటిల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు కేదార్నాథ్ పటేల్,ఎం యేసయ్య, మండల వ్యవసాయ అధికారి శ్రీమతి సారిక చేతులమీదుగా పూజాకార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు తమ పంటను అమ్మి నష్టపోకుండా కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవాలని తెలిపారు. చైర్మన్‌సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ శనగలకు క్వింటాలుకు 5,875 రూపాయల కనీస మద్దతు ధర ఉందని కనీస మద్దతు ధర రావాలంటే తేమ 14 శాతం కన్నా తక్కువగా ఉండాలని తక్కువ తేమ శాతం ఉన్న శనగలకు ఆశించిన మద్దతు ధర పొందొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లంపల్లి, ఇందూరు సొసైటీ చైర్మన్లు నాగి శెట్టి, హనుమంతు, సీనియర్ నాయకులు బస్వరాజ్ పాటిల్,జ్ఞానేశ్వర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు,పలువురు ఏ ఈ ఓ లు, నాయకులు,పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సన్నాహక సమావేశం

**హాజరుకానున్న హిందూ వాహిని ఉమ్మడి జిల్లా కన్వీనర్ అభిలాష్**

జడ్చర్ల, మార్చి 20 (జనంసాక్షి): పట్టణంలోని పాత బజార్ హనుమాన్ దేవాలయంలో నేడు శనివారం సాయంత్రం హనుమాన్ జయంతి ఉత్సవాల సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు హిందూ వాహిని ప్రతినిధులు శుక్రవారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. వచ్చే నెల ఏప్రిల్ 2వ తేదీన జరగనున్న హనుమాన్ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హిందూ వాహిని ఉమ్మడి జిల్లా విభాగం కన్వీనర్ అభిలాష్ హాజరై ఉత్సవాల నిర్వహణపై చర్చించనున్నారు. సాయంత్రం 5 గంటలకు ప్రారంభమయ్యే సన్నాహక సమావేశానికి పట్టణంలోని హిందూ బంధువులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని హిందూ వాహిని జడ్చర్ల పట్టణ శాఖ సభ్యులు కోరారు.



## అచ్చంపేటలో పంచాంగ శ్రవణం

జనం సాక్షి మార్చి 20 నర్సాపూర్ : ఉగాది పండగను పురస్కరించుకొని నర్సాపూర్ మండల పరిధిలోని అచ్చంపేట గ్రామంలో ఆ గ్రామానికి చెందిన కమ్మరి షణ్ముఖ చారి పంచాంగ శ్రవణం చేయడం జరిగింది. ఈ పంచాంగ శ్రవణ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నీరుడి తుల్జమ్మ భిక్షపతి, బాగనోళ్ళ నరసయ్య, బోయిని అంజయ్య, నాగమ్మో ల్ల శంకర్, గోవర్ధన్,ఫుల్ కంటి నరసింహులు, బోయిని వీరయ్య, వీరస్వామి, ఫుల్ కంటి మల్లేశా, మద్దూరి వీరస్వామి గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్రీడలతో స్నేహభావం పెరుగుతుంది

**భగత్ సింగ్ క్రికెట్ టోర్నమెంట్ కరపత్రం ఆవిష్కరించిన సదాశివపేట సీఐ వెంకటేష్**



సదాశివపేట మార్చి 20(జనం సాక్షి) : క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా క్రీడాకారుల్లో స్నేహభావం పెరుగుతుందని సదాశివపేట సిఐ వెంకటేష్ పేర్కొన్నారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న భగత్ సింగ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ కరపత్రాన్ని శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయంలో సీఐ వెంకటేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ భగత్ సింగ్ 95 వ వర్ధంతిని పురస్కరించుకొని సదాశివపేట పట్టణంలో ఈనెల 21 శనివారం నుండి క్రికెట్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. వెంకటేష్ ను ఆహ్వానించామన్నారు. క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొని టోర్నమెంట్ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్, నవీన్, వినయ్, సంతోష్, భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయానికి పెద్దపీట

**సీఎం చిత్రపటానికి పాలాభిషేకం**

**మంజీరా రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పృథ్వీరాజ్**

సదాశివపేట, మార్చు 20 (జనం సాక్షి)
ప్రకటించిన రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశారని మంజీరా రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్వీరాజ్ అన్నారు. శుక్రవారం వ్యవసాయ రంగానికి అనుకూల బడ్జెట్ ప్రకటించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. గతంలో ఎన్నడు లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి మంచి బడ్జెట్ ప్రకటించడం హర్ష నియమన్నారు. కార్యక్రమంలో రైతు నాయకులు బసవరాజ్ , మహేష్ ,అర్జున్ రావు, మల్లన్న, అమృత రావు ,గోపాల్ రాంరెడ్డి, నారాయణరెడ్డి ,శేఖర్ పాల్గొన్నారు.





# శ్రీరంగాపూర్‌లో ఫ్లెక్సీ ప్రింటింగ్ షాప్ ప్రారంభం

శ్రీరంగాపూర్ మార్చి 20 జనం సాక్షి : శ్రీరంగాపూర్ మండలంలో సంత బజారు వద్ద చింతల నాగరాజ్ గారి శ్రీ రూప్ ఫ్లెక్సీ ప్రింటింగ్ షాప్ ను పట్టణ ప్రజల ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై హిమబిందు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత స్వయం కృషితో ఆర్థికంగా ఎదగాలని కోరారు. సర్పంచ్ మద్దిలేటి యాదవ్ , మాజీ జెడ్పీటీసీ, మాజీ డీసీసీ రాజేంద్ర ప్రసాద్ యాదవ్ , బీఎస్పీ జిల్లా అధ్యక్షులు జి. ఎల్లస్వామి, కురుమూర్తి, ఎండి.మాలిక్ సి ఎస్ సి వనపర్తి జిల్లా మేనేజర్, వెంకటేష్, రమేష్ న్యాయవాది, సురేష్ సివిల్ ఇంజనీరు,మరియు వార్డు సభ్యులు, అంజి, రాజ్యలక్ష్మి సురేష్, నవీద్, రామకృష్ణ, చందు , రాజు , మోహన్ రాజ్ ,తదితరులు పాల్గొనారు.

# నమాజ్‌లో జిల్లా కలెక్టర్



అయిజ జనం సాక్షి : జామియా మజీద్ లో నమాజ్‌కు జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష హాజరైయ్యారు. అయిజ పట్టణంలోని జామియా మజీద్‌లో జరిగిన నమాజ్‌లో కలెక్టర్ రిజ్వాన్ బాషా పాల్గొన్నారు. రంజాన్ మాసం చివరి శుక్రవారం కావడంతో కలెక్టర్ నమాజ్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ను మజీద్ కమిటీ సభ్యులు,మత పెద్దలు సత్కరించారు.

## ఆదిశిలా క్షేత్రాన్ని దర్శించుకున్న అడిషనల్ ఎస్పీ

మల్దకల్ మార్చి 20 (జనంసాక్షి)జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ఆదిశిలా క్షేత్రంలో వెలిసిన శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా అడిషనల్ ఎస్పీ కే శంకర్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు మధుసూదనాచారి, రవి చారి,ఆలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు ఆలయం మర్యాదలతో స్వాగతం పలికారు.అనంతరం దేవాలయంలో పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామివారి చరిత్రను వివరించారు.అడిషనల్ ఎస్పీ శంకర్ కుటుంబ సభ్యులకు శేష వస్త్రంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఈశ్వరయ్య,చంద్రశేఖర రావు,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కేజీబీవీలో డిఇఓ ఆకస్మిక తనిఖీ

## విద్యార్థినులతో భోజనం





నాగర్ కర్నూల్, మార్చి 20 (జనంసాక్షి): విద్యార్థినులకు పోషకాలు సమృద్ధిగా ఉండే నాణ్యమైన ఆహారం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ కేజీబీవీ సిబ్బందికి సూచించారు. శుక్రవారం తిమ్మాజీపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం (కేజీబీవీ)ని మండల విద్యాధికారి సత్యనారాయణ శెట్టితో కలిసి డిఇఓ రమేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో కలిసి భోజనం చేసి, వారికి అందుతున్న ఆహారం నాణ్యతను పరిశీలించారు. అనంతరం పాఠశాలలోని తరగతి గదులు, డైనింగ్ హాల్, కిచెన్ ప్రాంతాలను పరిశీలించి విద్యార్థినులకు అందుతున్న విద్యా బోధన, వసతులపై ఆరా తీశారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అవసరమైన పోషకాలు అందే విధంగా ఆహారం అందించాలని, శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కేజీబీవీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కూడా ఆదేశించారు. ఇటీవల చోటు చేసుకున్న సంఘటనలపై ఆయన సిబ్బంది విద్యార్థులతో ఆరా తీశారు. పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులతో ఆయన మాట్లాడి పరీక్షల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. పరీక్షలను ప్రశాంతంగా రాయాలని సూచించారు.

# సామాజిక సేవాల్లో యువత దూసుకుపోవాలి

**ఏఎంసీ మాజీ వైస్ చైర్మెన్ మాధవరెడ్డి**



శివ్వంపేట మార్చి 20 జనంసాక్షి :గ్రామా అభివృద్ధి కోసం సామాజిక సేవా కార్యక్రమాలలో యువత చొరవ చూపి, దూసుకుపోవాలని నర్సాపూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పెద్దపట్లోరి మాధవరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని గోమారం గ్రామంలో మూడో వార్డులో గుర్తించిన యువ నాయకుడు, దాత ప్రణీత్ రెడ్డి తన స్వంత డబ్బులు వ్యాచించి మంచినీటి బోరును వేయించారు. అందులో పుష్కలంగా నీరు పడటం తో గ్రామపంచాయతీ ద్వారా సింగిల్ పేజ్ మోటారు చేసి శుక్రవారం సర్పంచ్ హైమవతి ఆంజనేయులు, ఉపసర్పంచ్ శ్రీధర్ రెడ్డితో కలిసి మాధవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొన్నటి ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీ లను అమలు చేస్తున్నామన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని బోరును వేయించి కాలనీ వాసుల దాహార్తిని తీచ్చిన ధాత ప్రణీత్ రెడ్డినీ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నవనీత నాగరాజు, వెంకట్ రెడ్డి, నందనం సురేందర్, శ్రీధర్ రెడ్డి, నర్సింలు, స్వరూప వేణుగోపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నర్సింహా రెడ్డి, సుదీర్ రెడ్డి, సీనియర్ నాయకులు కాముని శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో కలిసి జిల్లా అదనపు మధ్యాహ్నం భోజనం



టేక్మాల్, మార్చి 20 (జనం సాక్షి ) విద్యార్థులకు మెనూ ను తప్పక అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులకు సూచించారు. మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించారు. ఆగ్రో సేవకేంద్రాన్ని ,గ్యాస్ గోదామును పరిశీలించారు. కేజీవీబీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేజీవీబీ పాఠశాలలో స్టోర్ రూమును,కిచెన్, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. కేజీవీబీ పాఠశాలలో చదివే విద్యార్థులకు మెనూ తప్పక అమలు చేయాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్యా, అందించాలని తెలిపారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు.ఆగ్రో సేవకేంద్రం లో పలు రికార్డులు, స్టాక్ వివరాలు పరిశీలించారు. రైతులకు అన్ని మందులు, ఎరువులు అందుబాటులో ఉంచాలని, యూరియాను త్వరిత గతిన అందించాలన్నారు. గ్యాస్ వినియోగదారులు గ్యాస్ సమస్యపై చింతించాల్సిన అవసరం లేదన్నారు. జిల్లా లో సరిపడ గ్యాస్ సిలిండర్లు ఉన్నాయన్నారు. గ్యాస్ సమస్యను సృష్టిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తులసిరామ్, ఆర్ఐ శ్రీకాంత్ పాల్గొన్నరు.

# జర్నలిస్టులకు రూ.20 లక్షల బీమా కల్పించాలి

**టీయూడబ్ల్యూజే తాలూకా ఉపాధ్యక్షుడు రాజేష్**

జోగిపేట మార్చి20 (జనం సాక్షి) జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రూ.20 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించాలని అందోల్ తాలూకా వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ టీయూడబ్ల్యూజే (ఐజేయూ) తాలూకా ఉపాధ్యక్షులు డాకూరి రాజేష్, కోశాధికారి గొర్లకాడి కుమార్ లు అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేసే జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూడడం సరి కాదన్నారు. నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పేరుతో పేద కుటుంబాలకు అందిస్తున్న రూ. 5 లక్షలు ఆర్థిక భరోసా పథకం మాదిరిగానే, జిల్లా, మండల కేంద్రంలో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్టుకు రూ.20 లక్షల జీవిత బీమా వర్తింపజేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగ భద్రత, జీతభత్యాలు లేకుండా ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం అండగా నిలవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. జర్నలిస్టులకు జీవిత బీమా సౌకర్యం కల్పిస్తే జర్నలిస్ట్ కుటుంబాలకు భరోసా కలుగుతుందని, తక్షణమే జీవిత బీమా పథకాన్ని జర్నలిస్టులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల పట్ల సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు స్పందించి జీవిత బీమా పథకం వర్తింప చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.



# క్రీడా పాఠశాలలో ప్రవేశం కొరకు శిక్షణ



మక్తల్, మార్చి 20 (జనంసాక్షి)
సాధారణంగా ప్రభుత్వ అధికారి ఎవరైనా ఉద్యోగ విరమణ పొందిన తర్వాత వ్యక్తిగత జీవితానికి ప్రాధాన్యమిస్తారు. కానీ ఇందుకు భిన్నంగా 70 ఏళ్ల విశ్రాంత పీఈటి బి గోపాలం గత పదేళ్లుగా క్రీడారంగానికి సొంత ఖర్చులతో ఉచితంగా సేవలు అందిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర క్రీడ పాఠశాలలలో 4వ తరగతిలో ప్రవేశం పొందుటకు, ప్రస్తుతము 3 వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న మక్తల్ మండలంలోని15 మంది బాల బాలికలకు ఈనెల 10 నుండి ఉచితంగా క్రీడా దుస్తులు అందజేసి, క్రీడా పాఠశాలకు సంబంధించిన తొమ్మిది క్రీడ అంశాలలో విశ్రాంత పి ఈ టి బి.గోపాలం మెరుగైన శిక్షణ ఇస్తున్నారు. బి.గోపాలం మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి మక్తల్ నియోజకవర్గం నుండి 76 మంది బాలబాలికలను వివిధ క్రీడా పాఠశాలలకు పంపినట్లు అయినా సంతోషాన్ని వ్యక్తపరిచారు. ప్రభుత్వపరంగా ఇవ్వాల్సిన శిక్షణ శిబిరం ఇది, కానీ నాకు క్రీడారంగం అన్న, క్రీడాకారులన్న పిచ్చి అభిమానం. పేద విద్యార్థులను క్రీడా పాఠశాలలకు పంపాలన్న తపనతో వారు క్రీడా పాఠశాలల్లోప్రవేశం పొందుటకు మెరుగైన శిక్షణ ఉచితంగా ఇస్తున్నట్లు, వీరందరూ ఈనెల 31న నారాయణపేట జిల్లా కేంద్రంలో జరుగు క్రీడా పాఠశాల ఎంపికలో ప్రతిభ చాటి, రాష్ట్రస్థాయి ఎంపికలు ఎంపికై, తప్పకుండా రాష్ట్ర క్రీడా పాఠశాలలో ప్రవేశం పొందే విధంగా ఈనెల 30 వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. బాల బాలికలు ఈ శిక్షణలో చాలా ఉత్సాహంగా, సంతోషంగా పాల్గొంటున్నారని బి.గోపాలం తెలిపారు. బాల బాలికలకు క్రీడా పాఠశాలకు సంబంధించిన క్రీడలలో శిక్షణ ఇస్తున్న బి.గోపాలంను తల్లిదండ్రులు ఆయన శ్రమను గుర్తించి అభినందిస్తున్నారు.

## వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా టి.సాయిచరణ్ రెడ్డి

### మూడవత్.రవి నాయక్ జిల్లా దిశ కమిటీ మెంబర్



ఖిల్లా ఘనపురం, 20, మార్చ్, (జనం సాక్షి ):ఖిల్లా ఘనపురం వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా టి.సాయిచరణ్ రెడ్డి నియామకం పట్ల స్థానిక మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఈ సందర్భంగా జిల్లా దిశ కమిటీ మెంబర్ నాయకులు రవి నాయక్ శుక్రవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పరాభవ నామ సంవత్సరం ఉగాది పండుగ పర్వదినాన కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ పిసీసీ చీఫ్ ప్రకటించిన, జిల్లా డీసీసీ కమిటీలో వనపర్తి జిల్లా ఘనపురం మండలం సల్కలాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టి. సాయిచరణ్ రెడ్డికి జిల్లా ఉపాధ్యక్షులు మంచి పదవి రావడం పట్ల మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు, హర్షం వ్యక్తం చేస్తున్నారని ఈ సందర్భంగా మూడవ రవి నాయక్ తెలిపారు, పిలిస్తే పలికే నాయకుడు ఎవరికి ఏ కార్యకర్తకు కష్టమొచ్చిన తనకొచ్చిన కష్టంగా భావించి ధైర్యం చెప్పి సహాయం చేసే గొప్ప నాయకుడని రవి నాయక్ మరోసారి గుర్తు చేశారు ఈ సందర్భంగా రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, వనపర్తి శాసనసభ్యులు తూడి.మేగారెడ్డి, వనపర్తి జిల్లా డీసీసీ అధ్యక్షులు కె.శివసేన రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని రవి నాయక్ అన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ అంకెల గారడి...ప్రజా సంక్షేమం డ్యాసలేని ప్రభుత్వం

### పట్టణ బిజెపి అధ్యక్షులు పోశల్ వినోద్



నారాయణపేట మార్చి 20(జనం సాక్షి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో నేడు ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడి అని సామాన్యుడి సంక్షేమం పై డ్యాసలేని ప్రభుత్వమని నారాయణపేట బిజెపి పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్ శుక్రవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు..గత పాల కుల ఆడంబరాలకు భిన్నంగా, క్షేత్రస్థాయిలో బడ్జెట్లో 6 గ్యారంటీల సరిపడ నిధులు కేటాయిం చక మసిబూసి మారేడు కాయ చేసిందని విమర్శిం చారు.ముఖ్యంగా?రైతు సంక్షేమానికి పాటుపడుతూ రైతు భరోసాకు రూ.18,000 కోట్లు,పంట బీమాకు రూ.1,886 కోట్లు, సన్న వడ్ల బోనస్ కోసం రూ. 3,5 00 కోట్లు కేటాయించిన ప్రభు త్వం అంతా గారడి చేసిందని ఇంతవరకు రైతు రుణమాఫి చేయలేదని రైతుబంధు ఎగవేసిందని ఆరోపించారు.మహిళా సాధికారత సాధన యే లక్ష్యంగా మహాలక్ష్మి పథకం తప్పా ప్రతి గృహానికి నెలకు 2వేల 5 వందల సహాయం ఊసు లేదన్నా రు.విద్య, యువత స్వయం సంవృద్ధి పై అసలే డ్యాసలేదన్నారు.నిరుద్యోగ భృతి కి ఎలాంటి నిధులు కేటాయించకుండా నిరుద్యోగులను మళ్ళీ వంచించిందని అన్నారు.బడ్జెట్ లో కేటాయించిన నిధులు ఫీజు రియాంబర్స్ మెంట్ కోసం ఎములకు సరిపోవని అన్నారు.మొత్తానికి ఆర్థిక మంత్రి భట్టి ప్రవేశ పెట్టిన బడ్జెట్ అట్టర్ ఫ్లాప్ అని పేర్కొన్నారు.

## ముస్లింలకు రంజాన్ కిట్లను పంపిణీ

### ఇశ్రితాబాద్ సర్పంచ్ బలరాం అనిత శ్రీనివాస్



సదాశివపేట మార్చి 20(జనం సాక్షి) రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారాధ్యంలో కృత నిశ్చయంతో పనిచేస్తుందని ఇశ్రితాబాద్ గ్రామ సర్పంచ్ బలరాం అనిత శ్రీనివాస్ అన్నారు. ఈనెల 21న రంజాన్ పండుగను పురస్కరించుకొని శనివారం సదాశివపేట మండల పరిధి ఇశ్రితాబాద్ గ్రామ ప్రజలకు సర్పంచ్ బలరాం అనిత శ్రీనివాస్ ఆధ్వర్యంలో రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కిట్లలో పండుగకు సంబంధించి సన్న బియ్యం, సేమియా, నూనె, డ్రై ఫ్రూట్స్, పాలు, గరం మసాలా, నెయ్యి మరియు ఇతర అవసరమైన వస్తువులు ఉన్నాయి. ఈ సందర్భంగా సర్పంచ్ బలరాం అనిత శ్రీనివాస్ మాట్లాడుతూ ముస్లిం సోదరులు రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఉద్దేశంతో పండుగకు అవసరమైన వస్తువులు అందజేయడం జరిగిందని తెలిపారు. మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా మరింత బలపడాలని సూచించారు. గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరించడమే కాకుండా గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకపోవడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కట్ట గోశే శ్రీనివాస్,వార్డు సభ్యులు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## భగలా శక్తిపీఠంలో హైకోర్టు న్యాయవాది శివకుమార్ గౌడ్ పూజలు



శివ్వంపేట మార్చి 20 జనంసాక్షి: మండల కేంద్రమైన శివ్వంపేటలో కొలువై ఉన్న భగలాముఖి శక్తిపీఠంలో బగలాముఖి అమ్మవారి నీ శుక్రవారం హైకోర్టు సీనియర్ న్యాయవాది, శ్రీ గురుఫీఠం వ్యవస్థాపక చైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకొని, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ గౌడ్ అమ్మవారికి అభిషేకం, హరిద్రార్చన వంటి పూజలు నిర్వహించారు. పూజలు ముగిసిన తర్వాత ఆలయ పూజారి కమలేష్ పండిట్ శివకుమార్ గౌడ్ కు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాజేందర్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్ లతోపాటు భక్తులు ఉన్నారు.

## విద్యార్థులకు అండగా నాయకులు



తూప్రాన్ మార్చి 20, ( జనం సాక్షి): మనోహరాబాద్ మండలం కొండాపూర్ గ్రామం కు చెందిన విద్యార్థులు ఉన్నత పాఠశాలకు వెళ్ళడానికి ప్రయాణ సౌకర్యం లేకపోవడం తో ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకుని గ్రామ నాయకులు గొప్ప మనసు చాటుకున్నారు.కొండాపూర్ నుండి ముప్పిరెడ్డిపల్లి హై స్కూల్ లో చదువు కోవడానికి వెళ్లే విద్యార్థుల కు ప్రయాణ సౌకర్యం కోసం ఆటో ను ఏర్పాటు చేశారు. తమ పిల్లల సమస్య పరిష్కారం కు సహకరించిన వారికి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యాక్రమంలో వార్డు సభ్యులు చింతల బాబు, రాధికా మధు, సత్యనారాయణ, బాలమణి ఆంజనేయులు, రేణుక శేఖర్,శ్రీకాంత్,నాయకులు సురేష్, వెంకటేష్,నవీన్, సాయిరాం, మాజీ ఉప సర్పంచ్ వెంకటేష్, చింతల స్వామి, నర్సింగరావు, మన్నే మధు, మన్నే రాజేష్, యాదగిరి, బాలేష్,మన్నే శ్యామ్, రాజు, బాబు,శ్రీకాంత్ రెడ్డి,మాజీ సర్పంచ్ మమత రవి,జగన్ తదితరులు పాల్గొన్నారు.

## విజయ్ కుమార్ ఆధ్వర్యంలో రంజాన్ కానుకల పంపిణీ



పటాన్చెరు మార్చి 20 (జనంసాక్షి) రంజాన్ పండుగ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ పటాన్చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాయికాడి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ కానుకల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శుక్రవారం నాడు పటాన్చెరు పట్టణ పరిధిలోని శాంతినగర్ లో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాయికాడి విజయకుమార్ ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని మైనారిటీ ముస్లిం నిరుపేద మహిళలకు రంజాన్ కానుకలు,నూతన వస్త్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గూడెం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం భక్తి, సేవా, త్యాగాలకు ప్రతీక అని కొనియాడారు. రంజాన్ పండుగను నిరుపేద ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని సూచించారు. ఇంకా బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు హమీద్, జబ్బార్, లడ్డు, గుండమొల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

**- గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య**

రాయికోడ్, మార్చి 20, (జనం సాక్షి) ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నాగ్వర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన పలు ఇందిమ్మ గృహాలను డిసిఎంఎస్ మాజీ చైర్మన్ సిద్దన్న పాటిల్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బసవరాజ్ పాటిల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్ వీరభద్ర దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ గత పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో ఏ ఒక్కరికి కూడా ఇండ్లు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడిన అప్పటినుండి అర్హులైన నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయనున్నట్లు చెప్పారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ రైకోడ్ మండల అభివృద్ధికి ఏన లేని కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. ప్రతి ఒక్క లబ్ధిదారులు ఇందిరమ్మ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆయన సూచించారు. అనంతరం అతిథులందరికీ లబ్ధిదారులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గురుదాస్, పంచాయతీ కార్యదర్శి తోపాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జ్ఞానేశ్వర్, జి విట్టల్, ఆర్ పాండు తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది ఉత్సవాలలో నాటకాన్ని ప్రదర్శించడం అభినందనీయం

**సిఐ జక్కుల హనుమంతు**

**అలరించిన నల చక్రవర్తి నాటక ప్రదర్శన**

రాయికోడు, మార్చి 20, (జనం సాక్షి)
పరాభవ నామ సంవత్సరం(ఉగాది) ఉత్సవాల్లో భాగంగా రాయికోడ్ మండలం మహ్మదాపూర్ గ్రామంలో నలచక్రవర్తి పౌరాణిక నాటకం ప్రదర్శించాడం చాలా అభినందనీయమని జహీరాబాద్ రూరల్ సిఐ జక్కుల హనుమంతు స్పష్టం చేశారు. గురువారం రాత్రి ఉగాది సందర్భంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే గ్రామంలోని పాత్రధారులు నాటకాన్ని ప్రదర్శించడం చాలా అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత్రధారులు అందరు ప్రేక్షకులందరూ భక్తి భావంతో, సోదర భావంతోనే కార్యక్రమాన్ని జరుపుకోవాలని సూచించారు. మారుమూలమైన మాదాపూర్ గ్రామంలో ప్రతి సంవత్సరం ఇంత చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా పాత్ర దారులు తమ నటనతో ఆకట్టుకున్నారు. వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి నాటకంను ఆసక్తిగా తిలకించారు. అతితులందరికి సర్పంచ్ అశ్విని సంగమేశ్వర పటేల్, మాజీ ఎంపీపీ శారద భాయ్ బసవరాజ్ పటేల్ శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చైతన్య కిరణ్, కర్చల్ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజారాం పాటిల్, ఉప సర్పంచ్ శ్రీనివాస్, గ్రామ పెద్దలు శివ రుద్రప్ప పాటిల్, మారుతి రావు, శ్రీరామ్ టీచర్, నాటక మండలి సభ్యులు ఈశ్వరయ్య స్వామి, బసంతి, వీఆర్వో సిద్ధన్న, పలువురు నాటక మండలి సభ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



# మెదక్ జిల్లా టీపీసీసీ జనరల్ సెక్రటరీగా నర్సింగ్ నాయక్

## సేవలను గుర్తించిన అధిష్ఠానం

జనం సాక్షి మార్చి 20 నర్సాపూర్
మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ టిపిసిసి జనరల్ సెక్రెటరీగా రామావత్ నర్సింగ్ నాయక్ నాపై నమ్మకంతో నియమించినందుకు పెద్దలకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్న కార్యకర్తలకు అధిష్టానం మంచి అవకాశం ఇచ్చిందిని నర్సాపూర్ మండలంలోని మాడాపూర్ గ్రామానికి చెందిన రామావత్ నర్సింగ్ నాయక్ మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎన్నికయ్యారు. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు ఉత్తర్వులు జారీ చేశారు. నర్సింగ్ నాయక్ ఎంపిక పట్ల మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ సీఎం రేవంత్ రెడ్డి మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని నర్సింగ్ నాయక్ పేర్కొన్నారు నర్సాపూర్ నియోజకవర్గం లో కాంగ్రెస్ బలమైన శక్తిగా ఎదిగిందని ఇందులో నియోజకవర్గనికి చెందిన అందరి పాత్ర ఉందన్నారు. తన వంతుగా తాను కాంగ్రెస్ పార్టీ కోసం దశాబ్ద కాలంగా పనిచేస్తున్నానని పేర్కొన్నారు. తన ఎంపికకు కృషిచేసిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నేతలు మైనంపల్లి హనుమంతరావు గాలి అనిల్ కుమార్ ఆవుల రాజిరెడ్డి గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# కొరత సృష్టిస్తే .. చర్యలు : మెదక్ జిల్లా అదనపు కలెక్టర్



పాపన్నపేట, మార్చి 20 (జనంసాక్షి) : యూరియా,గ్యాస్ కొరత సృష్టిస్తే చర్యలు తీసుకుంటామని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ మెంచు నగేష్ పేర్కొన్నారు. శుక్రవారం పాపన్నపేట మండల కేంద్రం లోని రైతు అగ్రో సెంటర్,ప్యాక్స్ యూరియా స్టాక్,గ్యాస్ గోదామును పరిశీలించారు. ఎరువులు,గ్యాస్ బుకింగ్ రికార్డులను పరిశీలించి,నిర్వాహకులకు తగు సూచనలు చేశారు.
ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో ఎలాంటి ఎరువులు,గ్యాస్ కొరత లేదని స్పష్టం చేశారు. రైతులకు,వినియోగదారులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. తహసీల్దార్ సతీష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# రంజాన్ ఈద్ తోఫా అందజేత




టేక్మాల్, మార్చి 20 (జనం సాక్షి) : టేక్మాల్ మండల పరిధిలోని బొడ్మట్ పల్లి లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశానుసారం గ్రామ సర్పంచ్ తలారి అవినాష్ కుమార్ ఆధ్వర్యంలో రంజాన్ ఈద్ తోఫా మైనారిటీలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకరప్పా, సీనియర్ నాయకులు, వార్డ్ మెంబర్లు, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటిపై నుంచి విద్యుత్ వైర్లు

ఈ వైర్లు ఇంటి పైకప్పును తాకేంత దగ్గరగా ఉండటంతో ఎప్పుడైనా ప్రమాదం సంభవించే అవకాశముందని ఇంటి యజమాని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రత్యేకించి చిన్నపిల్లలు, వృద్ధులు ఉన్న ఈ కుటుంబానికి ఇది తీవ్ర ముప్పుగా మారింది. గాలి, వర్షం సమయంలో వైర్లు ఊగిపడే ప్రమాదం ఉండటంతో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోంది. ఇప్పటికే పలుమార్లు సంబంధిత గ్రామ సర్పంచ్ వడ్త్యావత్ మైపాల్ నాయక్ విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి వెంటనే సమస్యను పరిష్కరించాలని, ప్రమాదాన్ని నివారించాలని స్థానికులు కోరుతున్నారు.



# రెండవ రోజు పెద్దమ్మ గుడి వద్ద అన్నదానం

**ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**

కౌడిపల్లి మార్చి 20, (జనంసాక్షి)
మెదక్ జిల్లా కౌడిపల్లి మండల్ అంతారం గ్రామంలో పెద్దమ్మ ఆలయం వద్ద రెండవ రోజు మధ్యాహ్నం సలావత్పూర్ గ్రామానికి చెందిన సంఘుల్ల సాయికిరణ్, ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంతారం, సలావత్పూర్, తో పాటు పరిసర ప్రాంతాల్లో ఉన్న 18 తండాల వాసులు పాల్గొని అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... ప్రతి ఏటా అంతారం గ్రామంలో గ్రామస్తులంతా కలిసి పెద్దమ్మ తల్లి జాతర నిర్వహించడం సంతోషకరమన్నారు. ఇలా ప్రతి ఏటా గ్రామాలలో గ్రామదేవతలను తలిచి కొలిచి జాతర ఉత్సవాలను నిర్వహించడం వల్ల పాడి, పంట, సమృద్ధిగా ఉండడమే కాకుండా దేవ దేవతల అనుగ్రహం మనపై ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. గత రెండు సంవత్సరాలుగా సలావత్పూర్ గ్రామానికి చెందిన సంఘుల్ల సాయికిరణ్, పెద్దమ్మ గుడి వద్ద నిర్వహించే జాతరలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి,కి ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో పూలమాలలతో ఘనంగా సత్కరించారు.



# రాష్ట్ర బడ్జెట్ రైతన్నలకు ఒక వరం

## కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి



వనపర్తి బ్యూరో మార్చ్ 20 జనం సాక్షి రాష్ట్ర అసెంబ్లీలో శుక్రవారం రాష్ట ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ,రాష్ట్ర రైతన్నలకు, రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి,, రైతును రాజును చేయడమే లక్ష్యంగా బడ్జెట్లో వ్యవసాయం, రైతు సంక్షేమం కోసం, 23,179 కోట్లు కేటాయించడం,సాగునీటి ప్రాజెక్టులు ,22,615 కోట్లు కేటాయించడం, పశుసంవర్ధ శాఖకు 1,525 కోట్లు కేటాయించడం, చూస్తే ఇది పూర్తిగా రైతు ప్రభుత్వం గా నిరూపితంగా రుజువైందని కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

శుక్రవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో సాగుభూమి పెంపు ప్రధాన లక్ష్యంగా, రైతులకు సాగునీటి విస్తరణ కోసం, ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్టుల పూర్తిపై ఎక్కువ దృష్టి పెట్టి నిధులు ఎక్కువ రావడం వల్ల ఉమ్మడి జిల్లాలలోని పంట పొలాలకు సాగునీరు అందుతుందని,,పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు, భీమా, నెట్టెంపాడు, కల్వకుర్తి,కోయిల్ సాగర్, డిండి, గూడెం దొడ్డి, గట్టు ఎత్తిపోతల ప్రాజెక్టులపై దృష్టి పెట్టి నిధులు కేటాయించడం పట్ల పంట పొలాలకు సాగనీరు అందుతుందని, ఆశిస్తూ ప్రభుత్వానికి హర్షం వ్యక్తం చేస్తూ,రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సమావేశంలో వనపర్తి కిసాన్ సెల్ అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి, పెద్దమందడి కిసాన్ సెల్ అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి,గణపురం కిసాన్ సెల్ అధ్యక్షుడు బాల్ రెడ్డి పాల్గొన్నారు.

# విద్యార్థులకు చదరంగం మెలకువలు నేర్పండి

## చెస్‌తో ఏకాగ్రత - ఆలోచనా శక్తి పెంపు జిల్లా ఏఎంఓ విద్యాసాగర్



నారాయణపేట జిల్లా బ్యూరో,మార్చి 20(జనం సాక్షి):నారాయణపేట జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠ శాల గ్రౌండ్‌లో పాలమూరు ఎన్ఆర్ఐ ఫోరం, జిల్లా విద్యాశాఖ సంయుక్త ఆధ్వ ర్యంలో జిల్లాలోని అన్ని పాఠ శాలల వ్యాయామ ఉపాధ్యా యులకు ఒకరోజు చదరంగం శిక్షణ కార్యక్రమం నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలోజిల్లా విద్యాశాఖ అధికారులు ఏఎంఓ విద్యాసాగర్, సిఎంఓ రాజేందర్ కుమార్, ఎస్ఓ నాగార్జున రెడ్డి, అంతర్జా తీయ చెస్ ట్రైనర్ ప్రవీణ్ కుమార్, జిల్లా చెస్ కోఆర్డి నేటర్ వీరుమల్లేష్ పాల్గొనీ శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూచెస్ అనేది మేధస్సును పదును పెట్టే సాధనం అన్నారు.చెస్ విద్యార్థుల్లో ఏకాగ్రత, ఆలోచ నా శక్తి, నిర్ణయ సామర్థ్యాన్ని పెంపొందించే మానసిక క్రీడ అని ఏ ఎమ్ ఓ విద్యాసాగర్ తెలిపారు.

మొబైల్‌కు దూరం -- పుస్తకాలకు దగ్గరం

చెస్ ఆడడం వల్ల విద్యార్థులు మొబైల్ వినియోగానికి దూరమై, పుస్తక పఠనంపై ఆసక్తి పెంపొందించుకుంటారని రాజేంద్ర కుమార్ పేర్కొన్నారు.గణితంలో లాజికల్ థింకింగ్‌కు చెస్ తోడ్పాటు

చెస్ ద్వారా లాజికల్ థింకింగ్ పెరిగి, గణితంలో మరియు చదువులో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని నాగార్జున రెడ్డి వివరించారు.ప్రతి పాఠశాలలో చెస్‌కు ఒకరోజు కేటాయించాలి' ప్రతి పాఠశాలలో వారానికి కనీసం ఒకరోజు చెస్ ఆటకు కేటాయించాలని సూచించారు.

ప్రతి కదలికలో ఆలోచన అవసరం

అంతర్జాతీయ చెస్ శిక్షణ నిపుణులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, చెస్‌లో ప్రతి కదలిక ముందస్తు ఆలోచనతో ఉండాలని, ఇది విద్యార్థుల్లో ఓర్పు, ప్రణాళికా దృష్టి, సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంచుతుందని తెలిపారు. ఆయన ప్రొజెక్టర్ ద్వారా చదరంగం బోర్డు నిర్మాణం, ప్రాథమిక నియమాలు, చెస్ నోటేషన్ విధానం, పోటీలు నిర్వహణ పద్ధతులను వివరించారు. సహకరించిన పాలమూ రు ఎన్ఆర్ఐ ఫోరం సభ్యు లు బొల్లం కృష్ణ కిషోర్, అరు ణ్ కుమార్, మలేల మురళీ ధర్‌లకు కృతజ్ఞతలు తెలి పారు. చెస్ శిక్షకులు ప్రవీణ్ ను వ్యాయమ ఉపాధ్యా యులు శాలువా తో సత్కరిం చారు.ఈ కార్యక్రమంలో ఎస్ జిఎఫ్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా టెక్స్ట్ బుక్ ఇంచార్జీ సాయి నాథ్ మరీయూ జిల్లా కోఆర్డినేటర్ వీర మల్లేష్, వాలంటీర్ మహిపాల్‌తో పాటు జిల్లాలోని అన్ని పాఠ శాలల వ్యాయామ ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

# పదవ తరగతి స్పాట్ బకాయిలు చెల్లించండి



నాగర్ కర్నూల్, మార్చి 20 (జనంసాక్షి ): గత సంవత్సరము 10వ తరగతి స్పాట్ బకాయిలను వెంటనే చెల్లించాలని జిల్లా పిఆర్టియు తెలంగాణ అసోసియేట్ అధ్యక్షులు రాముడు నాయక్, గౌరవాధ్యక్షులు ఆమరసింహారెడ్డి, జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, మహిళా అధ్యక్షులు పుష్పవతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. సాయిరెడ్డి పత్రిక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత ఎనిమిది సంవత్సరాల నుంచి పదవ తరగతి స్పాట్ రేట్లను ప్రభుత్వం పెంచలేదని, అదేవిధంగా స్పాట్ సెంటర్లలో ఉపాధ్యాయులకు కనీస వసతులు కల్పించాలని, జిల్లా అధికారులను కోరారు. గత రెండు మూడు సంవత్సరాల నుంచి ఇంటర్మీడియట్ స్పాట్ రేట్లను ప్రభుత్వం పెంచుతూ వస్తుంది, కానీ అదే పదవ తరగతి స్పాట్రేట్లను పెంచడం లేదు మరియు దానికి సంబంధించిన వాటికి బకాయిలు పెట్టడం జరుగుతుంది. కావున తక్షణమే ప్రభుత్వం స్పాట్రేట్ను పెంచుతూ గత సంవత్సరం బకాయిలను విడుదల చేయాలి. వచ్చేనెల 1వ తేదీన ప్రారంభమయ్యే స్పాట్ కేంద్రాలకు స్పెషల్ అసిస్టెంట్లుగా నియమింపడే ఎస్జిటి ఉపాధ్యాయులకు దినసరి కూలీల కంటే తక్కువ రేట్లు ఉన్నాయని, అదేవిధంగా ఏకోపాధ్యాయ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులను స్పెషల్ అసిస్టెంట్లుగా వేయరాదని, మరియు జిల్లా కేంద్రానికి దగ్గరలో ఉన్న ఉపాధ్యాయులను మాత్రమే స్పెషల్ అసిస్టెంట్లు గా తీసుకోవాలని కోరారు. ఈ ప్రకటన జారీ చేసిన వారిలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ శివరామకృష్ణ గౌడ్, జిల్లా ట్రెజరర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పొలం పనులు చేస్తూ... రైతు మృతి



చేర్యాల (జనంసాక్షి) మార్చి 20 : మండలంలోని వీరన్నపేట గ్రామానికి చెందిన పోకల రాజు (45) అనే రైతు రోజువారి పనుల్లో భాగంగా శుక్రవారం ఉదయం బావి వద్దకి వెళ్లి పొలం పనులు చేస్తుండగా వడ్డుపై నుంచి జారిపడి పొలంలో శ్వాస ఆడక అక్కడికక్కడే మృతి చెందాడు. ఉదయం చనిపోయిన రైతు సాయంత్రం వరకు అక్కడే పడిపోయి ఉండడంతో గమనించిన స్థానికులు అప్పటికే చనిపోయినట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న చేర్యాల ఎస్సై గూడ అపూర్వ రెడ్డి సంఘటన స్థలానికి వెళ్లి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. మృతునికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సర్పంచ్ భూమి పూజ





వెల్దండ మార్చి 20 (జనంసాక్షి) : ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరుపేదలకు వరంలా ఉందని సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం గోరటి నాగమ్మకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి సర్పంచ్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదోడి సొంతింటి కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బస్నమోని శ్రీను ముదిరాజ్, వార్డు సభ్యులు మసిగుండ్ల వెంకటేష్, గుద్దేటి కిష్టాల్, గోసుల కొండయ్య, రంగనాథం మల్లేశ్వరి, జంగిలి ఆనంద్, బాదేపల్లి రమేష్, రాఘవరెడ్డి, సిర్సనగండ్ల శేఖర్, పురుషోత్తం చారి , నాయకులు కొయ్యల పుల్లయ్య, శ్రీనివాస్, మట్ట భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపిరెడ్డిపల్లిలో ఘనంగా ఉగాది ఉత్సవాలు

నారాయణపేట మార్చి 20(జనం సాక్షి): నారాయణపేట మండలం అపిరెడ్డి పల్లి గ్రామంలో ఉగా ది వేడుకలు ఘనంగా నిర్వ హించారు.పండగ సంద ర్భంగా ఆలయాల్లో ప్రత్యేక్ పూజలు నిర్వహించా రు.రైతులు కాడే ద్దులకు పూజలు చేసి వ్యవసాయ పనులు భూమి దున్నే పను లను భక్తి శ్రద్ధలతో ప్రారం బించారు.ఈ సారి వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని వేడుకున్నా రు.సాయంత్రం ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఉత్సాహంగా జెడ కొప్పు కోలాటం ఆడుతూ పాడుతూ ఉల్లాసంగాగడిపారు.అనంతరం పంచాంగం శ్రవణం చేసి ఉగాది పచ్చడి వితరణ చేశారు.



# సకల జనుల సంక్షేమం కోసమే ఉపవాస దీక్షలు

రావుల.చంద్రశేఖర్ రెడ్డి



పెబ్బేరు మార్చి 20 జనం సాక్షి
ముస్లిం సోదరుల పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా గౌరవ మాజీ ఎం.పి రావుల. చంద్రశేఖర్ రెడ్డి ఉపవాస దీక్ష పరులకు ప్రతి సంవత్సరం అనవాయితీ పెబ్బేరు జామా మసీదులో ఇఫ్తార్ విందు ఇచ్చారు.
మత పెద్దలు ప్రతి సంవత్సరం అనవాయితీగారావుల ఇఫ్తార్ విందు ఇవ్వడాన్నిహర్షిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.
చివరిగా జామే మజీదులో ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేసారు.
ముస్లిం సోదరులు ఆత్మీయ పలకరింపుతో సంప్రదాయ దుస్తులతో గౌరవ రావుల. చంద్రశేఖర్ రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా గౌరవ రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సమాజములో సకల జనులు సుఖసంతోషాలతో సౌభాగ్యంగా ఉండాలని పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు కఠినమైన దీక్షలు చేస్తారని కొనియాడారు. పండుగలు ప్రజలలో ఐకమత్యాన్ని సోదర భావాన్ని పెంపొందిస్తాయి అని అన్నారు.
ఈ కార్యక్రమములో జెడ్.పి వైస్ చైర్మన్ వామన గౌడ్,మాజీ జెడ్.పి.టి.సి విశ్వేశ్వర్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,మాజీ వైస్ చైర్మెన్ కర్రెస్వామి,మండల,పట్టణ అధ్యక్షులు వనం.రాములు,దిలీప్ రెడ్డి,ఎం. రాజశేఖర్,ఎద్దుల.సాయి కుమార్,కౌన్సిలర్లు,బి.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు, నందిమల్ల.అశోక్ తదితరులు పాల్గొన్నారు



## మొక్కల సంరక్షణకు సర్పంచ్ ప్రత్యేక చర్యలు

వెల్దండ మార్చి 20 (జనంసాక్షి ) :
ఎండాకాలంలో వేసవి దాటికి నర్సరీలోని మొక్కలను రక్షించేందుకు సర్పంచ్ మహిపాల్ నాయక్ నెట్ సెట్స్ ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని పోచమ్మ గడ్డ గ్రామపంచాయతీ లో గల నర్సరీలో 3500 మొక్కలపై చలువ పందిళ్ళను ( గ్రీన్ మ్యాట్స్ ) రక్షణ కొరకు వేయించామని తెలిపారు . ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. వృక్షాలను మనం రక్షిస్తే అభిమానులను రక్షిస్తాయని, ప్రకృతిని కాపాడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు శ్రీరామ్ నాయక్, మున్నా నాయక్, రమేష్ నాయక్, దావు నాయక్ తోపాటు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎద్దుల గిరిక పోటీలు ప్రారంభం



మల్దకల్ మార్చి 20 (జనంసాక్షి)జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ఎద్దుల గిరిక పోటీలు శుక్రవారం గ్రామ సర్పంచ్ చిట్టెమ్మ గోపాలు ప్రారంభించారు. ఈ పోటీలలో దాదాపు 20 జతలు పాల్గొనగా ఉల్లాసభరితంగా పోటీలను తిలకించారు. మొదటి బహుమతి గంగన్నసర్పంచ్ చిట్టెమ్మ గోపాలు 5016 రూ.అందజేశారు.రెండవ బహుమతి కుమ్మరి నాగన్న4016 రూ,అమృత్ కుమార్,కొండపాక ఏసేపు, జయానందం, ఆంజనేయులు,మూడో బహుమతి 3016 రూ,కురువ తిమ్మప్ప,దాత ఉతిమ్మప్ప, నరసింహులు,మల్దకల్, నాలుగో బహుమతి2016 రూ,సిద్ది రామప్ప,దాతలు పెద్ద కర్రెప్ప,బోస్ కి రాజు,ఐదో బహుమతి కుమ్మరి రంగస్వామి,దాతలు ప్రవళిక 2016 అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కుమ్మరి సత్యమ్మ,గ్రామస్తులు రాముడు, తిమ్మప్ప,గోవిందు, పురనాగన్న,సీకిన మల్దకల్,తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ నమాజ్‌కు ముస్తాబైన ఈద్గాలు

### నాగర్ కర్నూల్ ఈద్గా వద్ద మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు

నాగర్ కర్నూల్, మార్చి 20 (జనంసాక్షి):
రంజాన్ ప్రత్యేక నమాజ్ కోసం ఈద్గా లు ముస్తాబయ్యాయి. ఈదుల్ ఫితర్ సందర్భంగా ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డు లో గల ఈద్గా వద్ద మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది లాగే ఏర్పాట్లను వక్ఫ్ బోర్డు పర్యవేక్షణలో జరుపుతున్నారు. ఈద్గా వద్ద పెయింటింగ్ తో పాటు పెండల్ వేయడం నీటి వసతి వంటివి ప్రతి ఏడాది ఆనవాయితీగా మునిసిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారు. నాగర్ కర్నూలు జిల్లాతో పాటు మండలాలు గ్రామాలలోని ఈద్గాల వద్ద ప్రత్యేక నమాజ్ కోసం మస్జీద్, ఈద్గా కమిటీల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారు.



## ఎస్సీలకే మండల అధ్యక్ష పదవి ఇవ్వాలి

ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు - ముదిగొండ రమేష్ డిమాండ్



వెల్దండ మార్చి 20 (జనంసాక్షి) : కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవిని దళిత వర్గ (ఎస్సీ) నాయకులకే ఇవ్వాలని ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ముదిగొండ రమేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాలుగా దళిత వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా,పార్టీ అభ్యున్నతిలో ఎంతో క్రియాశీల పాత్ర పోషించి అధికారంలోకి రావ డానికి సామాన్య కార్యకర్తలుగా పటిష్టంగా పనిచేసిన నాయకులను గుర్తించి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని కేటాయించాలని ఆయన కోరా రు. ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిలో ఏ దళిత వర్గ నాయకులకు నాయకత్వ పదవుల్లో వారికి సరైన ప్రాతినిధ్యం కల్పించకుండా, గుర్తించకుండా కేవలం సేవకుల పాత్రకు,ఓటు బ్యాంక్ రాజకీయంగానే చూడడం ఆవేదన కలిగిస్తుందని ఆయన తెలిపారు.మండల అధ్యక్ష పదవి ఎస్సీ వర్గానికి కేటాయిస్తే,అది సామాజిక న్యాయం దిశగా ఒక కీలక నిర్ణయం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది పార్టీకి మరింత బలం చేకూర్చడమే కాకుండా, గ్రామీణ స్థాయిలో పార్టీ పట్టు పెరగడానికి కూడా దోహదపడుతుందని తెలిపారు. ఇకపోతే, స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఎస్సీ వర్గాల అభిప్రాయాలకు అనుగుణంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా దళిత వర్గానికి ఇప్పించేలా తగిన నిర్ణయం తీసుకోవాలని ముదిగొండ రమేష్ కోరారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం



చేర్యాల (జనంసాక్షి) మార్చి 20: చేర్యాల పట్టణంలోని 1999-2000 సంవత్సరంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో తమతో చదువుకున్న తోటి మిత్రుడు ఖాతా నాగరాజు ఇటీవల మరణించడంతో ఈ విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు అందరూ కలిసి తమకు తోచిన విధంగా ఖాతా నాగరాజు కుటుంబానికి 100 కిలోల బియ్యంతో పాటు 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి మిత్రుడు మా మధ్యన లేకపోవడం చాలా బాధాకరమని,మా స్నేహితుడి కుటుంబానికి అండగా నిలబడటం మా విధి, రానున్న రోజుల్లో అందరం కలిసి వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంప రమేష్ గుప్తా, గోనే శివకుమార్, రాచకొండ కృష్ణ,బస్వరాజు భాస్కర్, బస్వరాజు శ్రీశైలం, సింగరా బోయిన రవి, అమర్ నాథ్,పశ్చిమద్ద బాచి (సతీష్ ), మల్లిగారి విజయ్, మల్లిగారి శ్రీధర్, యాట అంజయ్య, పాకచంద్రశే, దయాకర్, పొన్నం పరమేశ్వర్, మహమ్మద్ నజీర్, ఐలయ్య, పశ్చిమద్దరాములు, నరసింహచారి, అశోక్, రాజశేఖర్, బత్తుల శ్రీశాంత్, భూమిగారి రమేష్, పుట్ట అరుణ్, మల్లేశం, ఫారం శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ నేషనల్ గ్రీన్ క్రాప్ ఆధ్వర్యంలో సీడ్ బాల్స్ తయారీ



నాగర్ కర్నూల్, మార్చి 20 (జనంసాక్షి):
నాగర్ కర్నూల్ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో సీడ్ బాల్స్ తయారీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ మదన్ మోహన్ తెలిపారు. తెలంగాణ నేషనల్ గ్రీన్ క్రాప్ మరియు కళాశాల ఏకో క్లబ్, వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెట్ల పెంపును ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మదన్ మోహన్ మాట్లాడుతూ, సీడ్ బాల్స్ అనేవి మట్టి, ఎరువు మరియు విత్తనాలను కలిపి తయారు చేసే గోళాకార బంతులని తెలిపారు. వీటిని ఎండిపోయిన భూములు, అడవి అంచులు మరియు ఖాళీ ప్రదేశాల్లో విసరడం ద్వారా సహజంగా మొక్కలు పెరిగే అవకాశాలు మెరుగుపడతాయని చెప్పారు. వర్షాకాలంలో సీడ్ బాల్స్ తడిసి మట్టిలో కలిసిపోవడంతో విత్తనాలు సులభంగా మొలకెత్తుతాయని ఆయన వివరించారు. అదేవిధంగా, చేరుకోవడం కష్టమైన కొండ ప్రాంతాలు, రహదారి పక్కలు మరియు వృక్షావరణం తగ్గిపోయిన ప్రదేశాల్లో సీడ్ బాల్స్ ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆయన తెలిపారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ మొక్కలను పెంచేందుకు ఇది సమర్థవంతమైన పద్ధతి అని, విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా పర్యావరణంపై అవగాహన పెంపొందుతుందని ప్రిన్సిపాల్ మదన్ మోహన్ పేర్కొన్నారు.

# అభివృద్ధి పనులపై ఆకస్మిక తనిఖీ

వెల్దండ మార్చి 20 (జనంసాక్షి) : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జీవి శ్యాంప్రసాద్ లాల్ శుక్రవారం మండల పరిధిలోని చొక్కన్నపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రైతు రామకృష్ణ సాగు చేస్తున్న మునగ తోటను పరిశీలించారు. తోట నిర్వహణ మొక్కల పెరుగుదల నీటి వినియోగ భృతి విచారణ పరిశీలించి రైతులకు మరింత సాంకేతిక మార్గదర్శకత అందించాలని అధికారులకు సూచించారు. అనంతరం బొల్లంపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన ఆవుల షెడ్డు సందర్శించి, పశుసంవర్ధక కార్యకలాపాలకు ఉపయోగంగా ఇండియాలో నిర్వహణపై దృష్టి పెట్టాలని తెలిపారు. అలాగే గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇల్లను పరిశీలించి, పనుల నాణ్యతను, నిర్దేశిత గడువు లోపల పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గుండాల గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన సామూహిక మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా బొల్లంపల్లిలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను ప్రతి ఒక్కరికి చేరేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. బొల్లంపల్లి గ్రామ సర్పంచ్ అధికారులను ఈ సందర్భంగా



సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ చిన్న ఓబులేసు, ఏపీ డి చంద్రశేఖర్, ఎంపీఓ లక్ష్మణ్ నాయక్, ఏపీవో ఈశ్వర్ జి, ఏపీఎం జంగయ్య, సంతోష్, ఈసీ దేవేందర్, టెక్నికల్ అసిస్టెంట్ సత్యనారాయణ, సర్పంచులు సత్తూరి ప్రసాద్ గౌడ్, జక్కుల శిరీష వెంకటేష్, ఉప సర్పంచ్ రామకృష్ణ,ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యుడు కొర్ర శివ నాయక్, ఐకెపి సీసీలు, క్షేత్ర సహాయకులు, కార్యదర్శి అన్నపూర్ణ, బొల్లంపల్లి గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# బియ్యం పట్టివేత .. కేసు నమోదు

పాపన్నపేట, మార్చి 20 (జనంసాక్షి) : అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ (చౌకబియ్యం) బియ్యం పట్టుకున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. శుక్రవారం పాపన్నపేట శివారులో మెదక్ వైపు నుంచి బొద్మట్ పల్లి వైపు వెళ్తున్న ఓ వ్యాన్ ను తనిఖీ చేయగా అందులో ఉన్న సుమారు 224 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టుకొని రాజా కు తరలించారు. పౌరసరఫరాల శాఖ అధికారులకు సమాచారం అందించడంతో వారు అక్కడికి చేరుకొని పంచనామా నిర్వహించారు. వారి ఫిర్యాదు మేరకు బియ్యం తరలిస్తున్న అశోక్,డ్రైవర్ వెంకట్ రెడ్డి లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు. ఎక్కడైనా పీడీఎస్ బియ్యం రవాణా చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా కిట్ల పంపిణీ



## - వెల్దండ గ్రామ సర్పంచ్ - మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్

వెల్దండ మార్చి 20 ( జనంసాక్షి ) : తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో పేద ముస్లింలకు అందిస్తున్న రంజాన్ కిట్లను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాలతో శుక్రవారం వెల్దండ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ అవరణలో సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ యాదమ్మ మాట్లాడుతూ రంజాన్ పండుగను ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా జరుపుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బస్సమోని శ్రీను ముదిరాజ్, వార్డు సభ్యులు ముదిగొండ కవిత రమేష్, కిష్టాలు, మారేపల్లి మంజుల శ్రీను, శేఖర్, వెంకటేష్, మల్లీశ్వరి రంగనాథం, నాయకులు కొయ్యల పుల్లయ్య, ఈదులపల్లి శీను, తుంగ శీను, మట్ట భరత్ గౌడ్, మైనార్టీ నాయకులు అమీద్, రషీద్, కలీం, మన్సూర్, ఖలీల్, తదితర నాయకులు ఉన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

### - యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందె నాని



చేర్యాల (జనంసాక్షి) మార్చి 20 : చేర్యాల మండలం కాశగుడిసెల గ్రామంలో జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం గ్రామంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె నానిబాబు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అందే నాని బాబు మాట్లాడుతూ.. పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం సంతోషంగా భావిస్తూ, రంజాన్ మాసం ఉపవాసం, సహనం, పరస్పర గౌరవం, ప్రేమకు, భక్తికి చిహ్నంగా కొలిచే ముస్లిం సోదరులు ఈ పండుగ వారి జీవితాలలో మరిన్ని సంతోషాలు కలిగేలా చేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బూమని బాలరాజు,మాజీ సర్పంచ్ ఎస్.కె.సమీర్, అబ్బు, షేక్ ఏక్రమొద్దీన్, ఎస్.కె.అజ్జు, జంషేడ్, కమల్,మదర్,బాబా, పకీర్,బాబా,మైబు,అఫ్సర్,పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకలు

### ప్రెసెంటేషన్ పాఠశాలలో

చేర్యాల (జనంసాక్షి) మార్చి 20 : చేర్యాల పట్టణంలో ప్రెసెంటేషన్ పాఠశాలలో ప్రిన్సిపాల్ సిస్టర్ జ్యోతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముందస్తు రంజాన్ పండుగను కులమతాలకు అతీతంగా అత్యంత ఆనందంగా, భక్తి భావంతో జరుపుతున్నమని,విద్యార్థులకు రంజాన్ పండుగ యొక్క ప్రాముఖ్యతను వివరించే ప్రసంగములు ఇచ్చారు. ఉపవాసం, సహనం, పరస్పర గౌరవం వంటి విలువలను రంజాన్ పండుగ మనకు నేర్పుతుందని ప్రిన్సిపాల్ సిస్టర్ జ్యోతి తెలిపారు. పాఠశాలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ కలిసి సోదరభావాన్ని ప్రతిబింబించేలా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సామాజిక ఐక్యతను, పరస్పర గౌరవాన్ని పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషించిందని ఈ వేడుకలు పాఠశాలలో ఆనంద వాతావరణాన్ని నింపాయని అన్నారు.

